క్లుప్తంగా

రేపు కులగణనపై రౌండ్ టేబుల్ సమావేశం

మర్రిపూడి: ఈ నెల 9వ తేదీ నుంచి చేపట్టనున్న కులగణన సర్వేకు సంబంధించి బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ సాంబశివరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, అన్ని సామాజికవర్గాల పెద్దలు, మండల స్థాయి నోడల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌ఓలు, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, సర్వేయర్లు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.

అన్నదానం, బంగారు తొడుగుకు విరాళాలు


దాతకు అయ్యప్ప చిత్రపటం అందజేస్తున్న ఆలయ కమిటీ

పామూరు: స్థానిక అయ్యప్ప ఆలయంలో నిర్వహిస్తున్న అన్నదానానికి, ఆలయంలో స్వామి మూలవిగ్రహమూర్తి బంగారు తొడుగుకు పలువురు నాయకులు, భక్తులు విరాళాలు అందజేశారు. సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం దాతలు అన్నదానానికి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, బంగారు తొడుగుకు డాక్టర్ నెల్లూరి రవిబాబు రు.25 వేలు, డాక్టర్ కోటపాటి కార్తీక్ రు.25 విరాళం అందజేయగా దాతలకు ఆలయ చైర్మన్ గుత్తి రాజా ఘనంగా సన్మానించి స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. కందుల శ్రీనివాసరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, రాగిపాటి సుధాకర్, శ్రీరాం శ్రీను పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండండి


మాట్లాడుతున్న కమిషనర్ నారాయణరావు

కనిగిరి రూరల్: మాచింగ్ తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ డీవీఎస్ నారాయణరావు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సచివాలయం, మున్సిపల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ నారాయణరావు మాట్లాడుతూ తుఫాన్ పట్ల తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలకు అందించాల్సిన అత్యవసర సేవలు తదితర అంశాలపై సూచనలు చేశారు. ప్రధానంగా విద్యుత్, డ్రైనేజీ, వాడుకనీటి సౌకర్యాలపై తక్షణం స్పందించాలన్నారు. గుంతలు ఉన్న చోట, ప్రమాద స్థలాల వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆడుదాం ఆంధ్ర, కులగణన తదితర కార్యక్రమాలపై సమీక్షించారు. ఇన్‌చార్జి ఏఈ కోటేశ్వరరావు, ఇన్‌చార్జి మేనేజర్ ప్రదీప్‌కుమార్, పూర్ణిమా, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవులు, మెప్మా టీఎంసీ రఘు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ


కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

వెలిగండ్ల: విద్యార్థుల్లో క్రీడానైపుణ్యాల్ని వెలికితీసి వారి ప్రతిభను కనబరిచేందుకే ఆడుదాం ఆంధ్ర పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ రామన మహాలక్ష్మి, జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆడుదాం ఆంధ్ర క్రీడా కిట్లను ఎంపీపీ, జెడ్పీటీసీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీ మాట్లాడుతూ విద్యార్థులను క్రీడా సంస్కృతిని వస్తృతం చేసే దివగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ఎంపీడీఓ సుకుమార్, ఎంఈఓ డి.రామిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, మోటుపల్లి సర్పంచ్ గాలి తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు వెంకటగురయ్య, సచివాలయ ఉద్యోగులు, పాల్గొన్నారు.

కులగణన పారదర్శకంగా చేపట్టాలి

వెలిగండ్ల: కులగణన సర్వే పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీపీ రామన మహాలక్ష్మి, జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులతో సోమవారం కులగణనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ నుంచి మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో కులగణన సర్వే పక్కాగా నిర్వహించాలన్నారు. సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు కులగణన సర్వే పూర్తయ్యే వరకు మొబైల్ ఫోన్లు మార్చవద్దన్నారు. కులగణన సర్వే సమాచారం ఇతరులకు షేర్ చేయవద్దన్నారు. సర్వే పనితీరును మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ టి.సుకుమార్, తహసీల్దార్ ఎన్ వాసు, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు వై నాగూర్‌యాదవ్, మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ముమ్మరంగా తుఫాన్ సహాయక చర్యలు

- 'మిచాంగ్'ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఏర్పాట్లు
- లోతట్టు ప్రాంతాల ప్రజలు పునరావాస కేంద్రాలకు..
- పాకల తీరంలో సిద్ధంగా ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం
- పంటల రక్షణపై రైతులను అప్రమత్తం చేస్తున్న వ్యవసాయాధికారులు


పాకల పంచాయతీ పోతయ్యగారి పట్టపుపాలెంలో వలలను భద్రపరుచుకుంటున్న మత్స్యకారులు


ఆలకూరపాడులోని పునరావాస కేంద్రాన్ని పరిశీలిస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సువర్ణమ్మ


సింగరాయకొండ-పాకలలో ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందంతో కలిసి పరిస్థితిని సమీక్షిస్తున్న సీఐ దాచేపల్లి రంగనాథ్

సింగరాయకొండ: మిచాంగ్ తుఫాన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తీరప్రాంత గ్రామాల్లో అధికారులు ఏర్పాట్లు చేశారు. సింగరాయకొండ, టంగుటూరు మండలాల్లో ప్రజలను స్థానిక అధికారులు, ప్రత్యేకాధికారులు ఇప్పటికే అప్రమత్తం చేశారు. తుఫాన్ తీరం దాటే సమయంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. పాకల బీచ్‌లో అలల ఉధృతికి తీరం కోతకు గురైంది. పోతయ్యగారి పట్టపుపాలెంలో వలలు ఇసుకలో కూరుకుపోవటంతో వాటిని తీరానికి మరింత దూరంగా తీసుకెళ్లి భద్రపరచుకున్నారు.

➤ సింగరాయకొండ మండలంలోని పాకల, ఊళ్లపాలెం జెడ్పీ హైస్కూళ్లలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ సీహెచ్ ఉష తెలిపారు. పాకల పంచాయతీ కార్యాలయం వద్ద, చెల్లెమ్మగారి పట్టపుపాలెం, పోతయ్యగారి పట్టపుపాలెం వద్ద తుఫాన్ షెల్టర్లను మత్స్యకారులు వినియోగించుకోవాలని తహసీల్దార్ సూచించారు.

➤ సీఐ దాచేపల్లి రంగనాథ్ తీరప్రాంత గ్రామాలకు ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందంతో కలిసి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. పాకలలో 23 మందితో కూడిన ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం రక్షణ చర్యలకు సిద్ధంగా ఉంది.

సింగరాయకొండలో 43 మి.మీ వర్షపాతం

తుఫాన్ కారణంగా సింగరాయకొండ మండలంలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం సాయంత్రం వరకు 43 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని ఏఓ సుధాకర్ తెలిపారు. వరినారుతోపాటు 130 ఎకరాల్లో మినుము పంట దెబ్బతినే అవకాశం ఉందని చెప్పారు.

టంగుటూరులో 32.2 మి.మీ..

టంగుటూరు: మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో టంగుటూరు మండలంలో 32.2 మి.మీ వర్షపాతం నమోదైంది. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలైన వెలగపూడి, తాళ్లపాలెం, తేటుపురం, పసుకుదురు, అనంతవరం, పుల్లారెడ్డిపాలెం గ్రామాల్లో తహసీల్దార్ సంజీవరావు, ఎస్సై ఖాదర్‌బాషా పర్యటించి జాగ్రత్తలు తెలియజేశారు. పొగాకు, శనగ, మినుము తదితర పంటల్లో నీరు నిల్వ ఉండకుడా తగిన చర్యలు తీసుకోవాలని ఏఓ స్వర్ణలత సూచించారు.

పునరావాస కేంద్రం పరిశీలన

మండలంలోని ఆలకూరపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశబూరు. పుల్లారెడ్డిపాలెంలోని ఆరు కుటుంబాలకు చెందిన 17 మందిని ఉంచి భోజనం, ఇతర సదుపాయాలు కల్పిస్తున్నట్లు తహసీల్దార్ సంజీవరావు తెలిపారు. ఈ పునరావాస కేంద్రాన్ని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సువర్ణమ్మ సోమవారం పరిశీలించి, స్థానిక అధికారులకు సూచనలిచ్చారు.

అధికారులు అందుబాటులో ఉండాలి

జరుగుమల్లి: మిచాంగ్ తుఫాన్ నేపథ్యంలో మండల స్థాయి అధికారులు నిత్యం అందుబాటులో ఉండాలని తహసీల్దార్ ఎస్.ఉషారాణి స్పష్టం చేశారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తుఫాన్ సహాయక చర్యలపై అధికారులతో సమీక్షించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సి వస్తే వారికి భోజన వసతి కల్పించేందుకు కుకింగ్ ఏజెంట్లను సిద్ధంగా ఉంచాలని ఎంఈఓ నాగేంద్రవదన్‌ను తహసీల్దార్ ఆదేశించారు. వ్యవసాయ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయతీ కార్యదర్శుల విధులపై దిశానిర్దేశం చేశారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ పి.రాయకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్ బాబు, డీటీ అరుణ, ఎంఈఓ నాగేంద్రవదన్, వైద్యాధికారి డాక్టర్ ఏ.షెబా, ఏఓ యుగంధరరెడ్డి, ఆర్ఐ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో రెండు రోజులుగా ఎడతెరపి లేని చిరుజల్లుల వర్షం కురుస్తోంది. అయితే ఈ వర్షం వల్ల ఇప్పటి వరకు కనిగిరి వ్యవసాయ సబ్ డివిజన్‌లో వేసిన వివిధ రకాల పంటలకు ఎటువంటి నష్టం లేదని అధికారులు చెప్తున్నారు. తుఫాన్ తీరం దాటుతున్న నేపథ్యంలో వర్ష తీవ్రత పెరిగితే మినుము, శనగ, వరి, కంది, పొగాకు పంటలకు నష్టం జరిగే అవకాశం ఉందని వ్యవసాయ అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం వరకు తేలికపాటి వర్షపాతంతో, చలిగాలులు వీస్తున్నాయి.

కనిగిరి పంటల వివరాలు..

ప్రస్తుతం సాగులో లేట్ ఖరీఫ్, ప్రస్తుత రబీ పైర్లు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఖరీఫ్ మొత్తం సాగు విస్తీర్ణం 19,604 హెక్టార్లుగా అధికారులు వెల్లడించారు. ప్రధాన పంటలైన వరి 721 హెక్టార్లలో, సజ్జ 900 హెక్టార్లతో కంది 12752 హెక్టార్లు, మిరప 1218 హెక్టార్లు వేసినట్లు నివేదికలున్నాయి. అలాగే రబీలో ప్రస్తుతం వరి 81 హెక్టార్లు, మినుము 600 హెక్టార్లు, శనగ 1015 హెక్టార్లు, బొబ్బర 841 హెక్టార్లు, పొగాకు 574 హెక్టార్లు వేసినట్లు అధికారుల నివేదికలు ఉన్నాయి. సోమవారం వరకు ఎటువంటి నష్టం లేదని, వర్షపాతం పెరిగితే కొన్ని పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది. వర్షంపై ఏడీఏ వెంకటరమణ మాట్లాడుతూ ప్రస్తుతం వరకు కనిగిరి వ్యవసాయ సబ్ డివిజన్‌లో పంటలకు ఎటువంటి నష్టం లేదన్నారు. వర్షం శాతం పెరిగితే కంది, మినుములో పూత రాలుతుందని, శనగలో విత్తనం, వేరు కుళ్లుతుందని, వరిలో పైరు వెన్ను వంగి, గింజలు ముడుచుకుపోతాయని తెలిపారు.


పసుకుదురులో గ్రామస్తులతో మాట్లాడుతున్న తహసీల్దార్ సంజీవరావు


ఊళ్లపాలెం పంచాయతీ దేవలం పల్లెపాలెంలో మత్స్యకారులను పునరావాస కేంద్రాలకు రావాలని సూచిస్తున్న తహసీల్దార్ ఉష


జరుగుమల్లిలో తుఫాన్ సహాయక చర్యలపై సమీక్షిస్తున్న అధికారులతో తహసీల్దార్ ఉషారాణి


కనిగిరిలో పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

భైరవకోనలో భక్తుల సందడి


కనిగిరి : దొరువు వద్ద ఉన్న శివాలయంలో భక్తుల పూజలు


భైరవకోనలో పూజల్లో పాల్గొన్న భక్తులు

సీఎస్‌పురం(పామూరు): కార్తీకసోమవారం భైరవకోనకు సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఈసందర్భంగా కాలభైరవుడు, నగరేశ్వరుడు, త్రిముఖదుర్గాదేవి, భర్గులేశ్వర ఆలయాల్లో అర్చకులు కంబాలదిన్నె వెంకట నర్సయ్య, పంచాగ్నుల రామమూర్తిశర్మ, సుధాకర్‌శర్మలు ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కార్తీకదీపాలు వెలిగించి తమ మొక్కులు తీర్చుకున్నారు. సీఎస్‌పురం కామాక్షీ సమేత చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో అర్చకులు కే.శ్రీకృష్ణశర్మ స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం, కామాక్షి అమ్మవారికి కుంకుమపూజ చేశారు. భైరవకోనలో ఆలయ చైర్మన్ సిద్దురమణారెడ్డి, ఈఓ నర్రా నారాయణరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు వసతులు, అన్నదానం నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక సోమవారం

కనిగిరి రూరల్: కార్తీక సోమవారం వేడుకలను కనిగిరిలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంతోపాటు, వివిధ గ్రామాల్లోని శైవ క్షేత్రాల్లో శివునికి ప్రత్యేక పూజలు చేశారు. కొండపై ఉన్న విజయమార్తండేశ్వర స్వామి దేవస్థానం, దొరువు వద్ద ఉన్న శివాలయం, సాయిబాబా దేవస్థానంలో భవాని శంకర స్వామికి విశిష్ట పూజలు జరిగాయి. ఎంతో భక్తిశ్రద్ధలతో, నియమనిష్టలతో స్వామికి అభిషేకాలు, పూజలు చేశారు.


జమ్ములపాలెంలో పూజలందుకుంటున్న పంచముఖేశ్వర స్వామి

శివాలయాలల్లో ప్రత్యేక పూజలు

టంగుటూరు: కార్తీక సోమవారం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమ్ములపాలెంలోని అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరాలయం, పంచముఖేశ్వర స్వామి 1116 శివలింగాల ఆలయంలో భక్తులు పూజలు చేశారు. పసుకుదురులోని పురాతన శివాలయం, టంగుటూరు, పొందూరు శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హెల్ప్‌లైన్ కేంద్రాల ఏర్పాటు

సీఎస్‌పురం(పామూరు): మిచాంగ్ తుఫాన్ దృష్ట్యా ప్రజలకు మండలంలోని అన్ని పంచాయతీల పరిధిలో హెల్ప్‌లైన్ కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు ఎంపీడీఓ రామచంద్రరావు, ఈఓపీఆర్డీ కె.సుందరరామయ్య తెలిపారు. తుఫాన్‌కు సంబంధించి ఎలాంటి సంఘటనలు చోటుచేసుకున్నా 9603627717, 9160195467 నంబర్లను సంప్రదించాలని కోరారు.

నారాయణస్వామి ఆలయ ఆదాయం రూ.2.23 లక్షలు


మహాప్రాకార నిర్మాణానికి విరాళం ఇస్తున్న దాతలు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి ఆదివారం రూ.2,23,136 ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, ఈఓ జి.రమణారెడ్డి తెలిపారు. స్వామివారి దర్శనం టిక్కెట్ల అమ్మకంద్వారా రూ.81,530, లడ్డుప్రసాదాల అమ్మకం ద్వారా రూ.37,540, శాశ్వత అన్నదానం పథకానికి రూ..28,834, మహాప్రాకార నిర్మాణానికి రూ.75,232 విరాళాలు వచ్చాయన్నారు. మహాప్రాకారానికి కొమరోలుకు చెందిన జాలాది సత్యనారాయణ, రాజేశ్వరి, నరసింహస్వామి కుటుంబసభ్యులు రూ.50,116 విరాళం ఇచ్చినట్లు చైర్మన్, ఈఓ తెలిపారు.


పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు


సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందచేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందచేస్తున్నట్లు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పట్టణంలోని 4వ సచివాలయంలోని కొత్తూరులో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హతే ప్రమాణికంగా ప్రతి ఇంట్లో జల్లెడ పట్టి మరీ సంక్షేమ ఫలాలు అందచేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. కరోనా కష్ట కాలంలో సైతం నవరత్నాల పథకాలతో రాష్ట్ర ప్రజలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలిచారని కొనియాడారు. కులం, మతం, వర్గం, పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలను వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంట్లో దక్కుతున్నాయన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలను అమలు చేసి రైతన్నలకు అండగా నిలిచారని వివరించారు. టీడీపీ హయాంలో పచ్చచొక్కాల వారికే సంక్షేమ పథకాలు దక్కేవని గుర్తు చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఆ పరిస్థితి లేదన్నారు. నవరత్నాల పథకాల లబ్ధితో ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. సంక్షేమ లబ్ధిదారులంతా రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బుర్రా ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకుని తక్షణ సమస్యల పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించి బుక్‌లెట్‌ను అందచేశారు. తొలుత పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, కౌన్సిలర్ తమ్మినేని సుజాత శ్రీరాములరెడ్డి, చంటి కృష్ణారెడ్డి, పాల రామచంద్రారెడ్డి, అచ్చాల శ్రీనివాసులరెడ్డి, డీలర్ సుబ్బారెడ్డి, గోపి, కందుల వెంకటరెడ్డి, శంకర్, కోడూరు పెద్దిరెడ్డి, భూమిరెడ్డి రామచంంద్రారెడ్డి, బాలగిరి బోడయ్య, పొట్లూరి కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు ఎమ్మెల్యే బుర్రాకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్‌లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, సోసైటీ చైర్మన్ సంగు సుబ్బారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ వేల్పుల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ జిలాని, తమ్మినేని శ్రీరాములరెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, ఎస్వీ గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి


సంకల్పయాత్రలో మాట్లాడుతున్న ఎంపీడీఓ లలిత

హనుమంతునిపాడు: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కె.లలిత అన్నారు. మండలంలోని మహమ్మదాపురం, గాయంవారిపల్లి గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పీఎం కిషాన్ యోజన, ప్రధానమంత్రి అవాస్ యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, జలజీవన్ మిషన్, సాయిల్ హెల్త్ కార్డులు, కిషాన్ క్రెడిట్ కార్డులు, ఉజ్వల యోజన, స్కిల్ ఇండియా మిషన్, మిషన్ ఇంద్రధనుష్ తదితర పథకాలపై అవగాహన కల్పించారు. ఏఓ క్రిష్ణారావు, ఏఈ శ్రీకాంత్, డాక్టర్ సందీప్, మండల రైతు సంఘ అధ్యక్షులు శ్యామల సాంబిరెడ్డి, సర్పంచ్ పల్లపోలు రత్నం, వ్యవసాయాధికారి గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఓటుకు ఆధార్ అనుసంధానం పూర్తిచేయాలి

సీఎస్‌పురం(పామూరు): మండలంలో ఓటుకు ఆధార్ అనుసంధానం వారం రోజుల్లో పూర్తిచేయాలని ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్ బీఎల్‌ఓలను ఆదేశించారు. మండలంలోని 43 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బీఎల్‌ఓలతో సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ షేక్ నాగూర్‌మీరా అధ్యక్షతన ఓటుకు ఆధార్ అనుసంధానంపై సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో అత్యల్పంగా సీఎస్‌పురం మండలం 86 శాతంతో వెనుకబడి ఉందన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వచ్చే వారంలో 95 శాతానికి పెంచాలని ఆదేశించారు. బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి


హెచ్‌ఓ కుసుమ


పామూరు: ఉద్యానవన పంటలు సాగుచేసిన రైతులు మిచాంగ్ తుఫాన్ సందర్భంలో అప్రమత్తంగా ఉండాలని ఉద్యానవనశాఖాధికారి కె.కుసుమ అన్నారు. పొలాల్లో నిల్వ ఉన్న నీటిని సాధ్యమైనంత వరకు బయటికి పంపాలన్నారు. మిరప సాగుచేసిన రైతులు వర్షం ఆగిన తరువాత 19-19-19 లేదా, 13-0-45 వంటి పోషకాలను పంటపై పిచికారీ చేయాలన్నారు. పొలంలో నీరు నిల్వ ఉండటం వల్ల ఎండుతెగులు, ఆకుమచ్చ తెగులు, బూజు తెగులు ఆశించే ప్రమాదం ఉందన్నారు. ముందు జాగ్రత్తగా కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను లీటరు నీటిలో 3 గ్రాములు కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

వాలీబాల్ జట్టుకు దుస్తులు పంపిణీ


సౌత్‌జోన్ జట్టుకు దుస్తులు పంపిణీ చేస్తున్న రాము

సింగరాయకొండ: ఆచార్య నాగార్జున యూనివర్శిటీలో వాలీబాల్ టోర్నీకి హాజరవుతున్న సౌత్‌జోన్ జట్టుకు క్రీడా దుస్తులు పంపిణీ చేసినట్లు వైఎస్సార్ సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు శీలం రాము తెలిపారు. ఈనెల 4 నుంచి 6వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో 23 జట్లు పాల్గొంటున్నాయన్నారు. సౌత్‌జోన్ జట్టులోని ప్రకాశం, నెల్లూరు, గుంటూరు జిల్లాలకు చెందిన 15 మంది క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో చుక్కా కిరణ్‌కుమార్, చొప్పర వెంకన్న, కొక్కిలిగడ్డ హనుమంతరావు, పెరకాల సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాలు


ఎం.నిడమానూరులో సంక్షేమ పట్టికను ఆవిష్కరిస్తున్న రాఘవరెడ్డి


నర్సింగోలులో సంక్షేమ లబ్ధి బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు

జరుగుమల్లి: అర్హతే ప్రామాణికంగా పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు ఎంపీపీ బెల్లం నిర్మల తెలిపారు. సచివాలయ పరిధిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం రూ.20.08 కోట్లు ఖర్చు చేసినట్లు ఎంపీపీ తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బెల్లం సత్యన్నారయణ, మండల జేసీఎస్ కన్వీనరు తాటికొండ రామచంద్రరావు, ఈఓపీఆర్డీ ఎం.అంజలీదేవి, నాయకులు పాటిబండ్ల నాగేశ్వరరావు, సర్పంచి ఏజెర్ల ఇక్కయ్య, నలమోతు కృష్ణమోహన్, సచివాలయ కన్వీనర్ చెన్నారెడ్డి మధు, చెన్నారెడ్డి మాలకొండయ్య, ఏజెర్ల నాగయ్య, సచివాలయ కార్యదర్శి జె.రవిబాబు పాల్గొన్నారు.

టంగుటూరు: మండలంలోని ఎం.నిడమానూరు సచివాలయ పరిధిలో సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.20.58 కోట్లు ఖర్చు చేసినట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం సంక్షేమ లబ్ధి పట్టిక, పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచి పిడుగురాళ్ల శేషమ్మ, ఈఓఆర్డీ నర్రా జగదీష్‌బాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు వాకా బాలకృష్ణారెడ్డి, ఉప సర్పంచి కాకుమాని సుబ్బారావు, కార్యదర్శి సుబ్బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్లు పంపిణీ

జరుగుమల్లి: మండల పరిధిలోని చింతలపాలెం, దావగూడూరు సచివాలయ పరిధిలో సోమవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని ఎంపీపీ బెల్లం నిర్మల సూచించారు. చింతలపాలెంలో ఉజ్వల యోజన కింద ముగ్గురు మహిళలకు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ బెల్లం సత్యన్నారయణ, ఇన్‌చార్జి ఎంపీడీఓ పి.రామకృష్ణ, వైద్యాధికారి డాక్టర్ ఏ.షెబా, ఈఓపీఆర్‌డీ ఎం.అంజలీదేవి, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ రమేష్, ఏపీఎం భాగ్యలక్ష్మి, సర్పంచ్ వేల్పుల హరిబాబు, దావగూడూరు సర్పంచ్ చెన్నారెడ్డి రామ్మూర్తి, సచివాలయ కార్యదర్శులు కిషోర్, వెంకట నారాయణ పాల్గొన్నారు.